ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.30.05.2025 సమయం.1310 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఆగ్నేయ రాష్ట్రాల సదస్సును ఈ రోజు హైదరాబాద్ లో జరుగుతోంది.
2. సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు బొగ్గు ఉత్పాదక ఖర్చు గణనీయంగా తగ్గించుకోవాలని కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.
3. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ వైపు మార్పు, దేశంలోనూ, రాష్ట్రంలోనూ స్పష్టంగా కనపడుతోందని మెదక్ బీజేపీ పార్లమెంటు సభ్యుడు రఘునందన రావు చెప్పారు.
4. నెలరోజుల పాటు జరిగిన మిస్ వరల్డ్ ఫైనల్స్ రేపు సాయంత్రం హైదరాబాద్ లోని HICC లో జరుగనుంది.

TRAIBLE AFFAIRS

గిరిజనుల ప్రత్యేక అవసరాలను తీర్చటంలో PM జన్మన్, ధరతీ ఆబా కార్యక్రమాల అమలు ప్రగతిని మదింపు చేసేందుకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ ఆగ్నేయ రాష్ట్రాల సదస్సును ఈ రోజు హైదరాబాద్ లో నిర్వహించింది. తెలంగాణ, ఛత్తీస్గఢ్, ఒడిషా, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల గిరిజన సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు, తెలంగాణ గిరిజన సంక్షేమం 17 లైన్ డిపార్టమెంట్ల ఉన్నతాధికారులు ఈ సదస్సుకు హాజరయ్యారు. కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క..... మాట్లాడుతూ, గిరిజనప్రాంతాలలో అనేక అభివృద్ధి పనులు మంజూరయినా, అనేక అడ్డంకులతో అమలుకు నోచుకోవటం లేదని చెప్పారు. రాష్ట్రం నుంచి ప్రతిపాదించిన 248 కోట్ల రూపాయిల విలువైన 17 ప్రాజెక్టులకు వెంటనే అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా సీతక్క కేంద్రాన్ని కోరారు.

(Soundbyte- Sitakka)

అంతకు ముందు, కేంద్ర గిరిజన వ్యవహారాల అదనపు కార్యదర్శి మనీష్ ఠాకూర్ మాట్లాడుతూ ....గిరిజనుల ప్రత్యేక అవసరాలను తీర్చేందుకు PM జన్మన్, ధరతీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ లో కార్యక్రమాల అమలును మదింపు చేసేందుకు ఈ సదస్సు అవకాశం కల్పిస్తుందన్నారు. ధరతీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ఇంకా ప్రగతి సాధించాల్సి ఉందన్నారు. దేశంలోని 60 వేల పైగా గిరిజన గ్రామాలలో సంతృప్త స్థాయిలో సామాజిక, విద్యా, ఆరోగ్య మౌలిక వసతులను అందించే ఉద్దేశ్యంతో అమలులోకి తెచ్చారు.

(Soundbyte- ఠాకూర్)

5 రాష్ట్రాల గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారుయాల్తో పాటూ 17 లైన్ డిపార్ట్మెంట్ల ఉన్నతాధికారులూ ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

MSL

KISHAN REDDY ON SINGARENI

సింగరేణిని సంస్థను కాపాడుకునేందుకు బొగ్గు ఉత్పాదక ఖర్చు గణనీయంగా తగ్గించుకోవాలని కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇందుకు కార్మిక సంఘాల సహకారం తీసుకుని, సంస్థలో పని సంస్కృతిని పెంపొందించాలని చెప్పారు. సింగరేణితో పాటు కోల్ ఇండియా సంస్థల పురోగతికి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, బొగ్గు పంపిణీలో ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆయన నిన్న ఢిల్లీ నుంచి ఆయా సంస్థల ప్రతినిధులతో దృశ్యమాధ్యమం ద్వారా సమీక్షించారు. భవిష్యత్తులో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధనకు డిమాండ్ కి అనుగుణంగా ప్రభుత్వ బొగ్గు సంస్థలు సమయాత్తం కావాలని మంత్రి అన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గింపునకు బొగ్గు గని మంత్రిత్వశాఖ, సింగరేణి అధికారులతో కమిటీ వేయాలని హితవు చెప్పారు.

DESK

REVANTH REDDY JAIHIND YATRA

దేశ భద్రత విషయంలో అందరం ఐకమత్యంతో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న చర్యలకు.... నిర్ణయాలకు ప్రభుత్వం అండగా నిలించిదని ఆయన పేర్కొన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్యర్యంలో ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా..... మేడ్చల్ నియోజకవర్గంలో నిన్న సాయంత్రం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్‌ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకూ జైహింద్ యాత్ర కొనసాగింది. ఉగ్రవాదులను , వారి చర్యలను అంతమొందించే వరకూ సైన్యానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

PTC MDL MKG

BHATTI VIKRAMARKA ON NAKILI SEEDS

నకిలీ విత్తనాలు అమ్మేవారిపై పీడీ యాక్ట్ అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను అదేశించారు. అవసరం అయితే ఆంధ్రప్రదేశ్ సహకారం తీసుకుని నకిలీ విత్తనాల విక్రయాన్ని కట్టడి చేయాలని అన్నారు. ఆయన నిన్న ఖమ్మం కలెక్టరేట్ లోజరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ...రాష్ట్రంలో 22 వేల 500 కోట్ల రూపాయలతో

ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు. వడ్లు అమ్మిన రైతులకు మూడు రోజుల్లోనే వారి బ్యాంక్ అకౌంట్లలో డబ్బులు జమ చేస్తున్నామని విక్రమార్క చెప్పారు. సన్న రకం వడ్లు అమ్మిన రైతులకు అదనంగా బోనస్ ఇస్తున్నామని ఆయన అన్నారు.

DESK

PCC COMMITTEES

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పలు పీసీసీ కమిటీలను నియమించింది. మొత్తం 70 మంది సభ్యులతో కూడిన కమిటీలను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నిన్న విడుదల చేశారు. ఈ కమిటీల్లో రాష్ట్ర మంత్రులకు ప్రత్యేక ఆహ్వానితులుగా అవకాశం కల్పించారు. అత్యధికంగా 22 మందితో రాజకీయ వ్యవహారాల కమిటీని ఏర్పాటు చేశారు. 15 మందితో సలహా కమిటీ, ఏడుగురితో డీలిమిటేషన్ కమిటీ, 16 మందితో సంవిధాన్ బచావో ప్రోగ్రాం కమిటీ, ఆరుగురితో క్రమశిక్షణ చర్యల కమిటీని నియమించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా తెలంగాణాకు చెందిన ఏఐసీసీ కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, అన్ని ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల బాధ్యులకు అవకాశం కల్పించారు.

DESK

BREAK....

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

BJP RAGHUNANDANA RAO

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి వైపు మార్పు దేశంలోనూ రాష్ట్రంలోనూ స్పష్టంగా కనపడుతోందని బీజేపీ మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన రావు చెప్పారు. ఈరోజు హైదరాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ..... రాష్ట్రంలో

బీజేపీ ప్రతి ఎన్నికల్లో బలపడుతోందని గణాంకాలు తెలియ చేస్తున్నాయని....బీఆర్ఎస్ బీజేపీ తోవిలీనం కాబోతోందని వచ్చే వార్తలను ఆయన ఖండించారు. ప్రస్తుతం కానీ గతంలో కానీ అటువంటి చర్చలు ఆ పార్టీ వారు తనతో జరపలేదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కవిత సంబంధించిన వివాదంపై రఘు నందన రావు మాట్లాడుతూ.... ఆది ఆ పార్టీ వారసత్వ పంచాయతీ అని తేల్చి చేప్పారు. కవిత కొత్త రాజకీయ పార్టీ పెడుతోందని... బీజేపీని ..... బీజేపీ క్యాడర్ ను గందర గోళం లో పడేయటానికే ఈ ప్రచారం జరుగుతోందిని ఆయన తేల్చి చెప్పారు. బీజేపీ ఎదుగదలను చూడలేక బురద జల్లుడు కార్యక్రమాలు కొందరు చేస్తున్నారని రఘునందనరావు దుయ్యబట్టారు.

MSM

MISS WORLD

మిస్ వరల్డ్ తుది పోటీ రేపు సాయంత్రం హైదరాబాద్ లోని HICC లో జరుగనుంది. నెల రోజులపాటు జరిగిన వివిధ పోటీలు, సామాజిక కార్యకలాపాలు, స్ఫూర్తిదాయిక సవాళ్ళ అనంతరం, బాలీవుడ్ తరాల ఆకర్షణీయ ప్రదర్శనల మధ్య 108 మంది వివిధ దేశాల ప్రతినిధులు పోటీ పడతారు. 2017 మిస్ వరల్డ్ మానుషీ చిల్లర్ తో పాటూ పలువురు బాలీ వుడ్ నటులు ఈ సందర్భంగా ప్రదర్శనలు చేస్తారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు, సామాజిక సేవకుడు సోనూ సూద్ మిస్ వరల్డ్ హుమానిటేరియన్ పురస్కారాన్ని అందుకొనున్నారు. సోనూ సూద్ తో పాటూ, వివిధ రంగాలకు చెందిన పెట్టుబడిదారులు, ప్రముఖులు మరికొందరూ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారు. మొదట ప్రతి కాంటినెంట విభాగం నుంచి పది మంది చొప్పున సెమీ ఫనలిస్టులను ఎంపిక చేస్తారు. వీరిలో కొందరు ఇప్పటికే సెమీఫైనల్స్ లోస్థానం సంపాదించగా మరి కొందరిని న్యాయ నిర్ణేతలు ఎంపిక చేస్తారు. ఆ తర్వాత ప్రతి విభాగంనుంచీ 5 గురిని, ఆ తర్వాత ఇద్దరినీ చొప్పున ఎంపిక చేస్తారు. ఫైనల్స్ లో ప్రతి కాంటినెంటునుంచి ఒక్కొక్కరు చొప్పున నాలుగుర్ తుది ప్రశ్నకు మెరుగైన సమాధానం ఇచ్చి కిరీటం కైవసం చేసుకుంటారు.

MSL

KRMNR AGRI SADASSU

రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ మరియు జీవన ఎరువులను ఉపయోగించి పంటలను పండించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి సూచించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ICAR సహకారంతో సైదాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వికిసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

(బైట్ డా. షేక్ ఎన్ మీరా, డైరెక్టర్, ఆటారీ,)

పిటిసి, కరీంనగర్

WEATHER

వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో రాగల వారం రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీంతో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీచేసింది. రాష్ట్రంలో రుతుపవనాలు విస్తరిస్తున్న నేపధ్యంలో రాగల వారం రోజులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు చోట్ల ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

DESK

ANGANWADI RETIREMENT BENEFITS

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు పదవీ విరమణ ప్రోత్సాహకాలు పెంచింది. ఇందుకు సంబంధించిన ఆర్థికశాఖ అనుమతులు మంజూరు చేసింది. ఈ ఉత్తర్వులు ప్రకారం పదవీ విరమణ పొందిన టీచర్‌కు 2 లక్షల రూపాయలు, సహాయకులకు లక్ష రూపాయల చొప్పున పొందుతారు. సంబంధిత శాఖ ద్వారా త్వరలో ఉత్తర్వులు జారీ కానున్నాయి. రాష్ట్రంలో 37 వేల 580 కి పైగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో 70 వేల మంది పనిచేస్తున్నారు. వీటిలో పని చేసే టీచర్లు ప్రస్తుతం పదవీ విరమణ చేసే సమయంలో లక్ష రూపాయలు, వారి సహాయకులకు 50 వేల

రూపాయల చొప్పున పదవీ విరమణ ప్రయోజనాలు లభిస్తున్నాయి. ఇప్పుడు కొత్త ఉత్తర్వులు ప్రకారం ఇవి రెట్టింపు కానున్నాయి.

DESK

SRISAILAM FLOOD WATER

ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీవర్షాలతో జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రియదర్శిని డ్యామ్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో అధికారులు జూరాల డ్యామ్ గేట్లు ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

PTC నాగర్‌కర్నూల్ జిల్లా

AGRI NOTIFICATION

రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాల్లోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు ఈరోజు నోటిఫికేషన్ వెలువడుతుంది. ఈ మేరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాట్లు చేసింది. ఈసారి నీట్ కౌన్సెలింగ్‌తో సంబంధం లేకుండా నెలరోజుల్లో మొదటి విడత ప్రవేశాలను పూర్తి చేసి తరగతులను ప్రారంభించాలని విశ్వవిద్యావయం అధికారులు భావిస్తున్నారు.

DESK

CLOSING ANNOUNCEMENT

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం.... తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.